# కలువపూల పందిరి

– కట్టా రాంబాబు



"నిన్ను పెళ్ళి చేసుకోను"

అప్పుడే తేనెను ఆస్వాదించిన కోకిల గొంతులా వుంది రాజిత స్వరం.

## 'తృప్తిపరచడం కష్టం'



తెలుగు ప్రేక్షకులను తృప్తిపరచడం చాలా కష్టం. వాళ్ళకెలాంటి పాత్రలు నచ్చుతాయో ఎలాంటివి నచ్చవో ఇప్పటికీ అర్థం కావడంలేదు అంటున్నది మూడు తరాల నటి కళాభినేత్రి వాణిశ్రీ.

వాణిశ్రీ నెల్లూరుజిల్లాలో, ఖమ్మం జిల్లాలలో స్కూళ్ళు కట్టించి విద్యాదానం చేస్తోంది. 'నేను చిన్నప్పుడు చదువుకోలేకపోయాను. కనీసం చదువుకోలేని బీదలకు విద్యాదానం చెయ్యాలన్న సదుద్దేశంతో ఈ స్కూళ్ళు కట్టించాను' అనే వాణిశ్రీ వదంతులకు తెగ భయపడుతుంది.

— న్యూస్ నెట్‌వర్క్

"నీకే చెప్పేది వినబడిందా" మళ్ళీ అంది – ఈసారి కొంచెం గట్టిగా. అయితే ఇప్పుడు మాత్రం ముదురు ఆకులు తిన్న కోకిల గొంతులా వుంది.

నాకు నవ్వొచ్చింది.

"సిగ్గులేదూ. ఎందుకా నవ్వు. నేనంత సీరియస్‌గా చెబుతుంటే" కోపం తొంగి చూసింది ఆమె గొంతులో. కోపంలో రాజిత ముఖం కుంకుమ పువ్వులా వుంది. పెదాలు అదురుతున్నాయి.

"నవ్వక ఏం చెయ్యను. అయినా నేను సిగ్గుపడేంత పనేం చేసానబ్బా" అన్నాను ఆశ్చర్యంగా ముఖం పెట్టి.

"అవున్లే, నువ్వు చేసిన పని సిగ్గుమాలినదని నీకు తెలిస్తే కదా. అయినా మగాళ్ళంతా ఇంతే. నిన్ను నమ్మడం నాదే బుద్ధితక్కువ."

ఈ అకాల కోపమేమిటో నా కర్థం కాలేదు

'ఏం జరిగుంటుందబ్బా!'

మామూలుగా అడిగితే చెప్పదు. కొంచెం ఇరిటేట్ చెయ్యాలి. అప్పుడుగాని అసలు విషయం బయటకు రాదు.

"కవులు చెప్పేది అబద్ధం అనుకునే వాణ్ణిగాని ఇప్పుడనిపిస్తుంది వాళ్ళు చెప్పేది ఎంత వాస్తవమోనని. నిజంగా ఆడాళ్ళు కోపంలోనే చాలా అందంగా వుంటారు" అన్నాను రాజిత ముఖం వంక ఓరగా చూస్తూ.

ఆమాటలకు ఆనందించకపోగా చిర్రెత్తుకొచ్చినట్లు "జోకులావుతావా" అంది గట్టిగా.

మొత్తం మీద మేటరు సీరియస్‌గా వుంది.

"అది కాదు రాజితా! నువ్వలా మాట్లాడితే నేనేం చెప్పేది. అసలు నా మీద నీ కెందుకంత కోపం వచ్చింది?"

"ఎందుకా? నువ్వు మోసగాడివి కనుక. అమ్మాయిలతో ప్రేమ నటించి వాళ్ళ జీవితాలతో ఆడుకుంటున్నావు కాబట్టి" అంది కళ్ళలో నీళ్ళు నింపుకుని.

రాజిత కళ్ళలో నీళ్ళు!!!

ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ కబుర్లు చెప్పే నా ప్రియబాంధవి కళ్ళలో నీళ్ళు. భరించలేకపోయాను.

"ఎందుకు రాజితా అలా బాధపడతావు. విషయమేమిటో చెప్పకుండా అలా మాట్లాడితే నాకేం తెలుస్తుంది చెప్పు" కూల్‌గా అడిగాను.

"మాధవి తెలుసా?" అడిగింది సడెన్‌గా.

ఉలిక్కిపడి చూసాను.

"పోనీ జానకి తెలుసా?" మళ్ళీ అడిగింది.

ఆశ్చర్యంగా ఆమె వంక చూసాను.

"ఏం సమాధానం చెప్పవేం?" రెట్టించింది.

రాజిత వంక చూసాను. వాళ్ళంతా ఈమెకెలా తెలుసు?

"అవున్లే ఏం చెబుతావు. నీ బండారమంతా ఎలా బయటపడిందా అని అనుకుంటున్నావు కదూ. అసలు తెలియకుండా ఎలా వుంటుందనుకున్నావు. వాళ్ళని స్కూటర్ల మీద బీచ్‌లకు, షాపింగ్‌లకు తిప్పుతుంటే నీకు సరదాగా వుంటుందేమోగాని నా కయితే కడుపు మండిపోతుంది."

"అది కాదు రాజితా..."

"నాకేం చెప్పకు. నువ్వింత మోసగాడివనుకోలేదు. వాళ్ళతో కాలక్షేపం చేస్తున్నట్లే నాతోనూ చెయ్యడానికి మా ఇంట్లో చేరావు. వాళ్ళలాగే నేనూ నీ వల్లో పడ్డాను. రేపింకెవరో పడతారు. వాళ్ళూ మా జాబితాలో చేరతారు. నీ కలవాటేగా" ఆమె బుగ్గల మీద నుంచి జారిపోతున్నాయి నీలాల కళ్ళలో నుంచి నీళ్ళు. ఆమె అలా బాధపడుతుంటే చూడలేకపోతున్నాను. నేను చెప్పేది వినడం లేదు. చెప్పినా నమ్మదు కూడా. రాజిత బుగ్గల మీద కన్నీళ్ళు బంగారు కొలనులోని స్వచ్ఛమైన నీరులా వుంది.

రాజిత ముందుగా నిలబడి ఆమె భుజాలపై చేతులు వేసాను. ఆమె నా వంక చూసింది. రాజిత కళ్ళు కలువపూలలా ఎర్రగా వున్నాయి. ముఖమంతా కందిపోయినట్లుగా వుంది. వెక్కివెక్కిపడుతూంది.

"చూడు రాజితా! నువ్వు నా గురించి చాలా తప్పుగా ఊహిస్తున్నావు. ఇప్పుడు నేనేం చెప్పినా వినే స్థితిలో లేవు. సావకాశంగా ఇంకో రోజు మాట్లాడుకుందాం" అన్నాను.

"ఏం ఏదో కట్టుకథ చెప్పి నన్ను నమ్మిద్దామని చూస్తున్నావా? నువ్వేం చెప్పినా వినను. ఇంకోసారి నన్ను కలుసుకోవాలని చూడకు. ఛీ! ఛీ! నిన్ను తలుచుకుంటుంటేనే కంపరంగా వుంది. ఆ జానకితో తిరిగావంటే అర్థముంది. ఆ పిల్ల పిటపిటలాడుతూ మగాణ్ణి మింగేసేలా వుంది. ఆమెకు పెళ్ళి కాలేదు. టీనేజిలో వుంది. మరి నువ్వు ఆ పిల్లల తల్లి మాధవిని కూడా బుట్టలో వేసుకున్నావంటే నువ్వెలాంటివాడివో అర్థమవుతుంది. ఆ పెళ్ళయిందానికి నువ్వు కావలసి వచ్చావంటే అదెలాంటిదో కూడా తెలుస్తోంది"

అంతే! ఆమె చెంపను ఛళ్‌మనిపించాను.

బిత్తరపోయింది. పిచ్చెక్కినదానిలా నా వంక చూసింది. నేనంత పని చేస్తానని ఆమె అనుకుని వుండదు. నేనూ అనుకోలేదు. రాజిత నన్నెంత పిచ్చిగా ప్రేమిస్తూందో తెలుసు. నేను ఆమెకు దక్కకుండా పోతున్నాననే భావంతో అలా మాట్లాడుతూందనీ తెలుసు. కాని జానకి గురించి, మాధవి గురించి అలా మాట్లాడుతుంటే భరించలేక కొట్టాను. ఆ దెబ్బతో రాజితకు, నాకు మధ్య దూరం పెరిగిపోతుంది. ఎందుకో అలా జరిగిపోయింది.

"నీకంత కోపం వచ్చిందంటే వాళ్ళంటే నీకెంత ఇదో అర్థమవుతూంది. నన్ను కొట్టావంటే నా కంటే వాళ్ళే నీ కెక్కువనిపిస్తూంది. ఇంత జరిగింతర్వాత నీకూ, నాకూ మధ్య ఇంకేమీ లేదనే అనిపిస్తూంది. ఇంక నిన్ను నేను భరించలేను. నువ్వు నాకు కనిపించకు. మా ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపో" అంటూ ఏడుస్తూ నా గదిలో నుంచి పరుగెత్తికెళ్ళిపోయింది. నేనలా చూస్తూ వుండిపోయాను.

***

"రాజితా! నా ప్రియ బాంధవీ!!

ఏం చేస్తున్నావురా. నీ నుంచి నేను దూరంగా వచ్చి ఎంత తప్పు చేసానో అర్థమయింది. నువ్వు వెళ్ళిపొమ్మన్నంత మాత్రాన నేను రాకుండా అక్కడే వుండి నీ కన్నీ చెప్పివుంటే బావుండేదనిపిస్తుంది. ఎంతకాలమని నీ ఎడబాటును సహించగలను ప్రియా! నువ్వు నన్నెంత పిచ్చిగా ఆరాధిస్తున్నావో నేనూ అంతకన్నా ఎక్కువగానే నిన్ను ప్రేమిస్తున్నాను. కాని నీకు నా మీద శ్రావణ మేఘంలా ఓ చిన్న అనుమానం. అయినా నిన్నెలా మోసం చేస్తాననుకున్నావు

రాజితా. నిన్ను మోసం చెయ్యడమంటే నన్ను నేను మోసం చేసుకోవడమే కదా!

కోనసీమ మారుమూల గ్రామంలో పుట్టిన నాకు ఈ పట్టణంలో ఉద్యోగం రావడం, ఎవరూ తెలియని పరిస్థితిలో ఎక్కడా ఇల్లు దొరక్క నానా అవస్థ పడుతుంటే మీ నాన్నగారు నా మీద దయతలచి బాచిలర్‌నని తెలిసి కూడా నాకు మీ ఇంట్లో గది అద్దెకిచ్చారు. అద్దె మీద బతకాల్సిన అవసరం లేని ధనవంతులు మీరు. అయినా నాకు మీ ఇంట్లో ఆశ్రయ మిచ్చారంటే అదంతా మీ కుటుంబం యొక్క సహృదయతే.

రాజితా! నువ్వు నా జీవితంలో ప్రవేశించడం నా అదృష్టమనే చెప్పాలి. నీలాంటి అపురూప లావణ్యవతి, కోట్లకు పడగలెత్తిన ఐశ్వర్యవంతురాలు నాలాంటి పేదవాణ్ణి గుండెల్లో పెట్టుకుని ఆరాధించిందంటే నేను కలలో కూడా ఊహించలేని అదృష్టమది. అటువంటి నిన్ను ఎలా మోసం చెయ్యగలను రాజితా.

నాకు జీవితంలో దొరికిన ఆణిముత్యానివి. అటువంటి నిన్ను నా చేతితో కొట్టాను. నిన్ను కొట్టిన ఆ చేతిని విరిచేసుకోవాలనిపించింది. ఎందుకో తెలుసా? జీవితంలో ఎప్పుడూ ఎవరి మీదా రానంత కోపం వచ్చింది నీ మీద. నువ్వంత మాట అంటావని నేను వూహించలేదు రాజితా. నువ్వలా మాట్లాడ్డానికి నీ సంస్కారం ఏమయింది. నువ్వూ మామూలు ఆడదానివనిపించావు. అసూయ ముందు పుట్టి ఆడది తర్వాత పుట్టిందంటారు. అది కూడా నిజమే అనిపించావు. ఒక ఆడది, మగాడు మాట్లాడుకుంటుంటే, కలిసి తిరుగుతూంటే అందరిలాగే నువ్వూ ఆలోచించావు. ఆడాళ్ళ మీద అభాండాలు వేస్తారని, వాళ్ళ అధోగతికి మగాళ్ళే కారణమని ఆడాళ్ళంటారుగాని, వాటికి మీరే కారణమని, మీ ఆడాళ్ళు చస్తే వప్పుకోరు. ఎవరో చదువూ, సంస్కారం లేని వాళ్ళనుకున్నారంటే

అర్థముంది. కాని నువ్వు అలా ఆలోచించావనే బాధపడుతున్నాను.

మాధవి, జానకిల గురించి నువ్వలా మాట్లాడావనే నిన్ను కొట్టాను. కాని వాళ్ళెవరనుకుంటున్నావు రాజీ. జానకి మా చిన్నాన్నగారమ్మాయి. మా చిన్నాన్నగారికి ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది. నాకు చెల్లెళ్ళు లేకపోవడం, ఆమెకు అన్నయ్యలు లేకపోవడంతో మా ఇద్దరి మధ్య చిన్నప్పటి నుంచీ అన్నాచెల్లెళ్ళ అనుబంధం పెనవేసుకుంది. నా చెల్లెల్ని స్కూటర్ మీద ఎక్కించుకుని తిప్పడం తప్పా రాజితా? మాధవి జానకి వదిన. నాకూ వదినే. కాని నాకు తల్లి కన్నా ఎక్కువ. చిన్నప్పుడే మా అమ్మ చనిపోతే వదిన దగ్గరే పెరిగాను. ఆ పిల్లల తల్లికి నేనూ ఒక పిల్లాణ్ణే. కన్నతల్లిలాంటి వదిన్ని హాస్పిటల్‌కి స్కూటర్ మీద తీసుకెళ్ళడం తప్పే అయితే భార్యాభర్తలు కూడా కలిసి తిరగడం నీ దృష్టిలో తప్పే అవుతుంది. వాళ్ళిద్దర్నీ అబ్జర్వ్‌చేసినదానవు, వాళ్ళ పేర్లు తెలుసుకున్నదానవు, వాళ్ళతో నా అనుబంధాన్ని ఎందుకు తెలుసుకోలేదు రాజితా.

నీకు వివరంగా అన్నీ చెప్పాలనుకున్నాను. కానీ నువ్వు నాకా అవకాశాన్నివ్వలేదు. అసలు మా చిన్నాన్నను, వదినా, జానకిలను మీ ఇంటికి తీసుకొచ్చి మీ నాన్నగారితో మన పెళ్ళి విషయం మాట్లాడాలని ఎన్నోసార్లు అనుకున్నాను. కాని ఉద్యోగ బాధ్యతలతో తీరిక లేక ఆ పని చెయ్యలేకపోయాను. కాని ఇంతలో ఈ అవాంతర పరిస్థితి.

రాజితా! నా రాణీ!! జరిగిన సంఘటనకు నా కంటే నువ్వే ఎక్కువగా బాధపడుతుంటావని తెలుసు. ఎందుకంటే నన్నెంత గాఢంగా ప్రేమించావో నాకు తెలుసుకాబట్టి. మధ్యలో చిన్న అపశ్రుతి. ప్రేమికుల మధ్య రహస్యాలుండకూడదంటారు. కానీ నీ దగ్గర నేనేమీ దాచలేదు. ఇవన్నీ నీకు ముందే చెప్పివుంటే ఇంత రాద్ధాంతం జరిగుండేది కాదు. ఇప్పటికే నువ్వు తిండి తినకుండా చిక్కి శల్యమైపోయి వుంటావని తెలుసు. అందుకే నీ కోసం నేను వచ్చేస్తున్నాను రాజీ! నిన్ను విడిచి నేనుండలేనని, నన్ను విడిచి నువ్వుండలేవని తెలిసే వచ్చేస్తున్నాను. మనల్ని ఎవరూ, ఏ సంఘటనా విడదీయలేదని అనుభవపూర్వకంగా తెలుసుకునే వచ్చేస్తున్నాను. వచ్చేటప్పుడు నీ కోసం ఏం తెస్తున్నానో తెలుసా?

కలువ పూలు!!

కలువ పూలంటే నీ కెంతో ఇష్టం కదూ. వాటిని చూడటం కోసం మనం అప్పడప్పుడు కోనేటి గట్టుకు షికారుకెళ్ళేవాళ్ళం. వాటి అందాలను చూస్తూ నువ్వెంత పరవశించిపోయేదానివో నాకింకా గుర్తుంది. వాటి కోసం నేను నీటిలో దిగడం, అందులో మునిగిపోతున్నట్టు నటించడం, నేను నిజంగానే మునిగిపోతున్నాననుకుని నువ్వు గట్టు మీద గట్టిగా అరిచి ఏడవడం – ఇవన్నీ తలుచుకుంటుంటే ఎంతో మనోహరంగా వుండేది. అందుకే వాటిని నీ కోసం ప్రత్యేకంగా సంపాదించి తెస్తున్నాను. కలువపూల పందిరికిందే మన పెళ్ళి జరగాలి. కలువ పూల పానుపు మీదే మనం ఒకటవ్వాలి.

రాజితా నీవు లేని నేను లేననే భావనతోనే వచ్చేస్తున్నాను. ఇంకా ఏవేవో వ్రాయాలని, ఎన్నో చెప్పకోవాలని వున్నా అన్నీ నీ సమక్షంలోనే చెప్పాలని ఈ ఉత్తరం ముగిస్తున్నాను. ఉంటాను మరి.

ఇట్లు,
నీ ప్రియతమ్

***

నా గుండెల్లో తల దాచుకుని వెక్కి వెక్కి పడుతోంది రాజిత.

ఆమెను అపురూపంగా పొదివి పట్టుకున్నాను.

“నువ్వింత దుర్మార్గుడివనుకోలేదు. నిన్ను చూడకుండా ఎలా వుండగలననుకున్నావు. పెళ్ళి పొమ్మంటే వెళ్ళిపోవడమేనా. నేనంటే బుద్ధి లేనిదాన్ని. నీ బుద్ధేమయింది. నువ్వు రాకపోతే నేను చచ్చిపోదామనుకున్నాను. ఇంకెప్పుడూ ఇలా చెయ్యకు” అంటూ రాజిత నన్ను గట్టిగా హత్తుకుపోయింది. నాకు నవ్వొచ్చింది. తప్పంతా నాదే అన్నట్లు మాట్లాడుతోంది. రాజిత ముఖాన్ని నా చేతులతో తీసుకుని నుదిటి మీద ముద్దుపెట్టుకుని ‘ఐ లవ్ యూ పిచ్చీ” అన్నాను.

## "గెడ్డం పెంచుతున్నారా?"




★ గెడ్డం కొందరు 'స్టైల్'గా పెంచుతూ వుంటారు. కొందరికి 'గెడ్డం' పెంచడం హాబీ. కొందరు స్త్రీలకు 'గెడ్డం' పెంచే పురుషులంటే చాలా ఇష్టమట. బాగానే ఉందికాని 'గెడ్డం' వల్ల ఆరోగ్యం పాడైపోతుందని ఇటీవల చైనా దినపత్రికలో 'హెడ్‌లైన్స్'లో వ్రాసారట. ఈ విషయమై చైనా సైంటిస్ట్‌లు అది నిజమేనని అంటూ గెడ్డం వల్ల రసాయనిక కాలుష్యం పెరుగుతుందని, దేహ ఆరోగ్యం పాడైపోతుందని, గెడ్డం మాత్రమే కాదు, మీసాలు పెంచేవారు కూడా ఈ విషయంలో జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తున్నారట ఆ సైంటిస్టులు. అలాగే వారు జడలు పెద్దగా వుండే అమ్మాయిలకు ఈ అనారోగ్యం వస్తుందా, రాదా అనే విషయమై పరిశోధనలు జరుపుతున్నారట.